అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 16 మే 2023

కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జాతీయ మైనారిటీ కమిషన్ ప్యానల్ సభ్యులు డాక్టర్ నిస్సే కిరణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలెక్టర్ వెంకట్రావు , లోకల్‌బాడీస్ పాటిల్ హేమంత్ కేశవ్ కలిసి కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో పుష్పగుచ్చాలు అందజేశారు.అనంతరం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పేద మైనార్టీల కోసం అమలవుతున్న పథకాలు మైనారిటీల ఆర్థిక,అభివృద్ధి, ఉపాధి రంగాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి టి.విజయేందర్‌రెడ్డి ,ఉర్దు అధికారిణి వృక్షాలు సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం క్రీడల కప్‌లో ప్రోటోకాల్ పాటించని అధికారులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



ముఖ్యమంత్రి క్రీడల కప్‌లో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని సీపీఐ(ఎం) 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత విమర్శించారు. ఈనెల 15 నుండి 17 వరకు నేరేడుచర్లలోని స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలోని జరుగుతున్న ముఖ్యమంత్రి క్రీడలకప్‌లో ఫుట్‌బాల్, కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడల ప్రారంభోత్సవంలో అధికారులు ప్రోటోకాల్ పాటించలేదనివిమర్శించారు.నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 8వ వార్డులో జరుగుతున్న ముఖ్యమంత్రి క్రీడల కప్‌ప్రారంభోత్సవానికిస్థానిక కౌన్సిలర్‌నైన తనను పిలిచి ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించిడం సరికాదన్నారు.వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.



పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం)లో 50 మంది చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణ శివారులోని దుర్గా నగర్‌లో 50 మంది సీపీఐ(ఎం)లో చేరారు. వీరికి జూలకంటి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజులేని పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. వారికి కూడు, గూడు ఉపాధి కోసం పాలకులపై ఉద్యమాలతో ఒత్తిడి తీసుకొస్తున్నామన్నారు. పేదల పక్షాన చట్టసభల్లో గళ మెత్తెందుకు కమ్యూనిస్టులు అవసరం ఉందని, రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులకు అసెంబ్లీకి పంపాలన్నారు. కమ్యూనిస్టులతోనే పేద ప్రజలకు సంక్షేమం అందుతుందని చెప్పారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరపల్లి వెంకటేశ్వర్లు , మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, జగన్, కనకయ్య పవన్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ చైతన్యం మరింత పెంపొందించుకోవాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) సభ్యులు నిరంతరం అధ్యయనం చేస్తూ సమాజంలో వస్తున్న మార్పులను తెలుసుకుని రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు తెలిపారు. సోమవారం సోమవారం దుంపల మల్లారెడ్డి మెమోరియల్ భవనంలో నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వస్తున్న రాజకీయ, సామాజిక పరిణామాలను వివరించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వోసోషల్ మీడియా అబద్ధాల ప్రచారాన్ని పెద్దఎత్తున చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు.ప్రజలకు నిజాలను తెలపాలని కోరారు. అందుకోసం ముందుగా పార్టీ బుల్ టెన్లను చదవాలని కోరారు. తెలుసుకున్న విషయాలను ప్రజలకు వివరించాలన్నారు.ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజుగౌడ్,కల్లూరి మల్లేశం, దాసరి పాండు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

మైనర్ బాలికపై యువకుడి లైంగికదాడికి యత్నం

- యువకునికి దేహశుద్ధి చేసేందుకు యత్నించిన గ్రామస్తులు

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో మైనర్ బాలికపై ఓ యువకుడు లైంగికదాడికి యత్నించాడు. బాలిక కుటుంబ సభ్యులు రావడంతో పరారైన యువకున్ని ఆ యువకుడి కుటుంబ సభ్యులు దాచిపెట్టగా, దేహశుద్ధి చేసేందుకు బాలిక కుటుంబ సభ్యులు, మహిళలు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని లాఠీచార్జి చేయడంతో ఉద్రిక్తతకు దారి తీసింది.వివరాల్లోకెళ్తే...నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన యువకుడు రెండు, మూడు రోజుల కింద యాదాద్రి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని తన అక్క ఇంటికి వచ్చాడు. సోమవారం మధ్యాహ్నం పక్క ఇంట్లోనే తల్లిదండ్రులు శుభకార్యమని ఆత్మకూరు(ఎం) గ్రామానికి వెళ్లగా మైనర్ బాలిక (13) మరో ఇద్దరు బాలికలతో కలిసి ఆడుకుంటుండగా యువకుడు ఇంట్లోకి ప్రవేశించి ఇద్దరు బాలికలను బెదిరించి ఆ బాలికను మరో గదిలోకి లాక్కెళ్లి తలుపులు వేశాడు. దీంతో ఆ బాలిక భయంతో కేకలేస్తూ బిగ్గరగా ఏడుస్తుండగా అప్పటికే పెరుగు తేవడానికి దుకాణానికి వెళ్లిన ఆ బాలిక అన్న రావడంతో ఆ యువకుడు ఇంటి వెనుక నుంచి పారిపోయి బంగ్లా ఎక్కి తన అక్క ఇంట్లోకి దూకి దాక్కున్నాడు.ఆ బాలిక అన్న ఇరుగుపొరుగు వారిని పిలిచి తల్లిదండ్రులకు సమాచార మిచ్చాడు.దీంతో కుటుంబ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆ యువకుడి అక్క ఇంటికి వెళ్లగా వారు తలుపులు వేసి అతన్ని దాచిపెట్టి పోలీసులకు సమాచారమిచ్చారు. కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు ఆ యువకుడికి దేహశుద్ధి చేసేందుకు ప్రయత్నించారు. ఇంతలో మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ఆ యువకున్ని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు అడ్డుకున్నారు.దీంతో ఎస్ఐతో పాటు పోలీసులు గ్రామస్తులపై లాఠీచార్జ్ చేశారు.నిందితున్ని వదిలి ఎస్ఐ మహిళలని కూడా చూడకుండా తమపై లాఠీచార్జ్ చేశారని, తమకు గాయాలయ్యాయని, ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పోలీసులు ఆ యువకున్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాలిక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పోలీంస్టేషన్‌కు వచ్చి నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కాగా మహిళలపై లాఠీచార్జి చేసిన విషయమై ఎస్ఐని వివరణ కోరగా తాను ఎవర్ని కొట్టలేదని, నిందితున్ని తరలించే క్రమంలో మహిళలు, గ్రామస్తులు పెద్దఎత్తున గుమికూడగా వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశామన్నారు.

నల్లగొండ క్లబ్ అభివృద్ధి అభినందనీయం

- ఫ్యామిలీ రెస్టారెంట్, బాంకెట్ హాల్ ప్రారంభించిన జెడ్పీ చైర్మెన్ బండా, ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ పట్టణ అభివృద్ధికి అనుగుణంగా నల్లగొండ క్లబ్ ను కూడా సకల సౌకర్యాలతో తీర్చిదిద్దడం అభినందనీయమని జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ క్లబ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యామిలీ రెస్టారెంట్‌తో పాటు ఫంక్షన్స్ కోసం రూపుదిద్దిన బంకెట్ హాల్‌ను ఎమ్మెల్యే కంచర్లతో కలిసి జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మెన్ మాట్లాడుతూ నల్లగొండ క్లబ్ నల్లగొండ పట్టణానికి అదనపు ఆకర్షణ అని, క్లబ్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం సంతోషమన్నారు. రాష్ట్రంలో ఇతర క్లబ్‌లకు సాధ్యం కాని విధంగా స్విమింగ్ పూల్, వాకింగ్ ట్రాక్, జిమ్, పచ్చటి వాతావరణంతో ఆహ్లాదకరంగా ఉంటుందని అభినందించారు. ప్రస్తుతం ఫ్యామిలీ రెస్టారెంట్, మీటింగ్స్ అండ్ ఫంక్షన్స్ కోసం బాంకెట్ హాల్‌ను అందుబాటులోకి తేవడం మంచి పరిణామమన్నారు. క్లబ్ సభ్యుడిగా అభివృద్ధిలో తన వంతు సహాయ



సహకారాలు ఉంటాయన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో 1200 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రోడ్లు, ముఖ్య కూడళ్ళు, పార్కుల పనులు ఇప్పటికే పూర్తి కావచ్చాయన్నారు. మెడికల్ కాలేజి, ఐటీ హబ్, ఎన్జీ కాలేజి నూతన భవనాలు శరవేగంగా పూర్తి అవుతున్నాయని చెప్పారు. పట్టణంలోకి వచ్చే ముఖ్య మర్రిగూడ, పానగల్ బైపాస్ వద్దా రెండు ఫ్లై ఓవర్ల పనులు కూడా జరుగుతున్నయని, త్వరలో మరో 900 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి అనుగుణంగా నల్లగొండ క్లబ్‌ను తీర్చిదిద్దడం సంతోషమన్నారు. ప్రస్తుతం ఫ్యామిలీ రెస్టారెంట్, బంకెట్ హాల్‌తో పాటు రానున్న కాలంలో వసతి గదులను కూడా నిర్మించేలా చూడాలన్నారు. రాష్ట్రంలోనే నల్లగొండ క్లబ్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యకత వహించిన క్లబ్ సెక్రటరీ గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన లక్ష్మణ్‌రెడ్డి, సందీప్ రావుల భాగస్వామ్యంతో క్లబ్‌లో ఫ్యామిలీ రెస్టారెంట్, బంకెట్ హాల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. క్లబ్ సభ్యులతో పాటు పట్టణ ప్రజలు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, రానున్న కాలంలో అందరి సహకారంతో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ ఊట్కూరి వెంకట్‌రెడ్డి, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఏంవి.గోనారెడ్డి, క్లబ్ ప్రముఖులు బండా దామోదర్ రెడ్డి, సోమగాని శంకర్‌గౌడ్, బొర్రా సుధాకర్, వెంకటనర్సయ్య, క్లబ్ పాలకవర్గం సభ్యులు, క్లబ్ ఫ్రాంచైజీలు ముత్యాల లక్ష్మణ్‌రెడ్డి, సందీప్‌రావు, క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గం విస్తీర్ణంలో 8 మండలాలతో రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గమని ,కొత్త రోడ్లను రెన్యువల్ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును,ఆలేరు నియోజకవర్గంలో బంజారా భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను సోమవారం హైదరాబాదులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వారి చాంబర్ల వద్ద కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు వినతిపత్రం అందజేశారు. తుర్కపల్లి మండలంలో పరిపాలన సౌకర్యం కోసం గంధమల్ల గ్రామపంచాయతీలో గల ఇందిరానగర్, జెతురం తండా గ్రామపంచాయతీలో గల సంగ్యా తండాను నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.



మిల్లర్లు దిగుమతి వేగాన్ని పెంచాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైస్‌మిల్లర్లు వరి ధాన్యంను లారీలు, ట్రాక్టర్‌ల నుండి దిగుమతి చేసుకునే వేగాన్ని పెంచాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది పంట ఎక్కువగా పండిందని, జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లందరూ 100శాతం టార్గెట్ అయిపోయినప్పటికీ, 150 శాతం వరి దిగుమతిని చేసుకోవాలని కోరారు. ఇప్పటికే 60 శాతం కొనుగోలను పూర్తి చేసుకున్నామని, మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నల్లగొండ జిల్లా కొనుగోలులో ప్రథమ స్థానంలో ఉందని చెప్పారు. దేవరకొండ ప్రాంతంలో కొనుగోలు నత్తనడకగా సాగుతున్నాయని ఆ ప్రాంతంలోని అధికారులు, మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. రైస్ మిల్లర్లు లారీ యజమానులు రైతులకు పూర్తిస్థాయిలో సహకరించి వరి ధాన్యం కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ధాన్యం నిలువ చేయాటానికి జిల్లాలో వివిధ చోట్ల ఖాళీగా ఉన్న గోదామ్స్ గుర్తించినట్టు చెప్పారు. ఏపీఎంలు, సూపర్వైజర్లు ఆఫీసర్లు విధిగా సెంటర్లు సందర్శించాలని ఆదేశించారు. ఈ విలేకరుల సమావేశంలో మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, తహసీల్దార్ పులి సైదులు గౌడ్, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.





గండిచెరువులో పడి ఇద్దరు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన ఇద్దరు భక్తులు కొండ కింద ఉన్న గండిచెరువులో పడి మృతి చేందడంతో యాదాద్రి లో విషాదం చోటుచేసుకుంది.ఎస్సై రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పవన్ (19)దండే కార్తీక్ (22)లు ఆదివారం యాదాద్రి దర్శనానికి బంధువులతో కలిసి వచ్చారు.దర్శనం చేసుకుంటామని బంధువులకు చెప్పి వెళ్లి తిరిగి రాలేదు.ఈ విషయంపై సోమవారం మధ్యాహ్నం గుట్ట పోలీస్‌స్టేషన్‌లో మృతుల బంధువులు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.సాయంత్రం గండిచెరువులో రెండు మృతదేహాలు తేలడంతో స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడి వెళ్లి చెరువులో ఉన్న వారిని బయటికి తీసి వారిని గుర్తించారు.విషయం వెంటనే వారి బంధువులకు తెలియజేశారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియాస్పత్రికి తరలించారు.

దేశంలో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం

- ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి
- కర్నాటక పలితాలు బీజేపీకి చెంపపెట్టు
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



దేశంలో ముందస్తుగా పార్లమెంట్ ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, పార్లమెంటు, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఒకేసారి జరిగే అవకాశం కూడా ఉందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను బట్టి కేంద్ర ప్రభుత్వం ముందు వస్తే ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కర్ణాటక ప్రజలు తిప్పి కొట్టారని చెప్పారు. కర్ణాటక ప్రజలు తెలివితో బీజేపీకి మంచి బుద్ధి చెప్పారని తెలిపారు. అక్కడ ప్రభుత్వం మనుషుల మధ్య విద్వేషాలు సృష్టించడం వల్ల ప్రజలు అది వాటిని గమనించి ఓటు రూపంలో బీజేపీని ఓడించారని చెప్పారు. బీజేపీ కుట్రలను దేశ ప్రజలకు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీని గద్ది దింపి బుద్ధి చెప్తారన్నారు. తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయబోమని చెప్పారు. లౌకిక పార్టీలతో పొత్తు తప్పనిసరిగా ఉంటుందని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులు అసెంబ్లీలో అడుగు పెడతారన్నారు. దీనికోసం కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ నిర్మాణంకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, వినోద్‌నాయక్, పాదూరి శశిధర్‌రెడ్డి, పోలే బోయిన వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరశు రాములు, ఎండీ.అంజాద్, ఆయూబ్, రొంది శ్రీనివాస్, జాతంగి సైదులు, సత్యనారాయణరావు, యాదగిరి, సైదమ్మ, దయనంద్, పాపా నాయక్, కందుకూరి రమేష్, పిల్లుట్ల సైదులు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంప్ పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ పోటీలను ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు క్రీడలు మానసిక శారీరక పటుత్వాన్ని కలిగిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి సీఎంకు కప్ పోటీలను నిర్వహిస్తుందని మండల స్థాయి యువత మండలంలోనూ మరియు జిల్లాలోనూ రాష్ట్రంలోనూ ఆటల పోటీలలో రాణించి హుజూర్ నగర్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ మూడెం గోపిరెడ్డి, కబడ్డీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్‌గౌడ్, ఎంఈఓ సైదానాయక్, సీఆర్పి సైదులు, కీతవారిగూడెం సర్పంచ్ కీత జయమ్మ, సీతారాంపురం సర్పంచ్ సైదేశ్వర రావు, పీఈటీలు బ్రహ్మారెడ్డి, శ్రీధర్, సునీల్, రవీందర్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) కౌన్సిలర్లపై మున్సిపల్ చైర్మెన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు సీపీఐ(ఎం) కౌన్సిలర్లపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, సీపీఐ(ఎం) నాయకులు దండ అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారకభవనంలో వారు విలేకర్లతో మాట్లాడారు. మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీపీఐ(ఎం) నాయకుల మధ్య జరిగిన చర్చలతో సీపీఐ(ఎం) బీఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చిందన్నారు.పార్టీ నిర్ణయం మేరకే కౌన్సిలర్లుగా బీఆర్ఎస్‌కు మద్దతిచ్చామన్నారు.ఈ సమయంలో కాంగ్రెస్‌నాయకులు తమ ఇండ్లపై దాడులు చేశారన్నారు.తమ పార్టీ కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసంచేశారని, ఇవన్నీ భరించి కూడా పార్టీ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ చైర్మెన్‌అభ్యర్థికి మద్దతు ఇచ్చామన్నారు.ఇవన్ని మరిచిపోయిన మున్సిపల్ చైర్మెన్ తమపై చిల్లర ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.చైర్మెన్‌తమపై ఆరోపణలు చేయడం సూర్యుని మీద ఉమ్మి వేయడం లాంటిదేనన్నారు.ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

రెజ్లర్లను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శిపాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ

మహిళా రెజ్లర్లులను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు



ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సుభాష్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఢిల్లీలో మహిళ రెజ్లర్లకు ఢిల్లీ నడివీధుల్లో దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఢిల్లీలో మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. మన దేశానికి బంగారు పతకాన్ని తీసుకొచ్చిన మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. మన దేశానికి సువర్ణ పథకాలు తీసుకొచ్చిన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, లైంగిక వేధింపులు హత్యలు, అత్యాచారాలు చేసిన వారిని బలపరిచే సంఘాలు పుట్టుకొచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులకు జైళ్ళు, కోర్టులు ఆశ్రమ నిలయాలుగా మారాయని విమర్శించారు. మామూలు మహిళల పరిస్థితి ఏంటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, నాయకులు పుష్ప, భార్గవి, నుస్రట్, వాగ్దేవి, స్వాతి, అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ అభివృద్ధే తన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులో ఆయన పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రధాన సమస్య అయిన పెద్ద మురుగుకాల్వకు ప్రత్యేక శ్రద్ధ చూపించి డ్రయినేజీని ఏర్పాటుచేసి శాశ్వత పరిష్కారం చేయాలని కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్ ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి డ్రయినేజీ సమస్యను తొందరలోనే పరిష్కారం చేస్తానని తెలిపారు. సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తొర్పునూరి మల్లేశ్ గౌడ్, నర్సింహాగౌడ్, సుర్కంటి రాంరెడ్డి, ఉష్కాగుల శ్రీను, పస్తం గంగరాములు, ఉడుగు రమేశ్‌గౌడ్, వర్కాల రవి, తాడూరి పరమేశ్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, బొంగు జంగయ్యగౌడ్, నర్సింహా, రవి, కిరణ్ పాల్గొన్నారు.



క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్



క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ 2023 తెలంగాణ క్రీడ సంబరాలలో భాగంగా సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉండి ప్రోత్సహిస్తుందన్నారు. ఆ ప్రోత్సాహంతో క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించాలని కోరారు. ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాక్సింగ్‌లో బంగారు పతకాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్ షేక్ పేటలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్‌లో మిర్యాలగూడకి చెందిన శ్రీ చరణ్, అజయ్, ప్రవల్లిక లు బంగారు పథకాలు సాధించారు. వీరు వచ్చే నెల 13 నుంచి అస్సాం రాష్ట్రంలోని సిక్కింలో జరిగే నేషనల్స్‌లో ఆడనున్నారని రాష్ట్ర బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీడి మన్మోహన్, రవీందర్ లు సోమవారం తెలిపారు. పట్టణ విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికవడం పట్ల జిల్లా కార్యదర్శి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు.



ప్రతిభను వెలికితీయడానికే క్రీడలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రతిభను వెలుగతీయడానికి క్రీడలు దోహదపడతాయని ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి అన్నారు. సీఎం కప్ 2023 క్రీడా పోటీలను సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. గ్రామీణ క్రీడా కారుల్లో ప్రతిభను వెలికి తియ్యడమె లక్ష్యంగా క్రీడా పోటీలను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల క్రీడా కన్వీనర్ ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యకులు మట్టపల్లి సైదులు యాదవ్, మండల రైతు బందు అధ్యక్షులు గడగొజు ఏడుకొండలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీవో టి.వీరారెడ్డి, పర్యవేక్షలు పి.కరుణాకర్ రావు, పాఠశాల పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.

ఎండ మండుతోంది !

- జిల్లాలో 45 దాటిన ఉష్ణోగ్రతలు
- గడప దాటేందుకు జంకుతున్న ప్రజలు
- స్వీయ రక్షనే శ్రీరామరక్ష

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మండుతున్న ఎండలు జనాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు జిల్లా ప్రజలను కలవరానికి గురిచేస్తున్నాయి. కొద్ది సమయం ఎండలో బయటకు వెళ్తే జనం డీలా పడుతున్నారు. ఈ ఏడాది వేసవిలో అత్యధికంగా రికార్డు స్థాయిలో భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండడంతో ఇల్లు దాటి కాలు బయటపెట్టేందుకు ప్రజలు జంకుతున్నారు. ఒకవైపు మండుతున్న ఎండలు.. మరోవైపు వడగాలులు...జిల్లా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. క్రమంగా ఎండల తీవ్రత పెరుగుతూ గాలిలో తేమశాతం గణనీయంగా తగ్గిపోయి ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.

గత వారం రోజులుగా నమోదైన ఉష్ణోగ్రతలు

గత వారం రోజులుగా నల్లగొండ జిల్లాలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గత సోమవారం గరిష్ట ఉష్ణోగ్రత 39.0 కనిష్ట ఉష్ణోగ్రత 24.0 నమోదయింది. మంగళవారం 40.5 - 23.0, బుధవారం 41.0 - 24.0 గురువారం 41.5 - 24.2, శుక్రవారం 42.0 - 24.4, శనివారం 43.5 24.8 ఆదివారం 43.8 36.1, సోమవారం గరిష్టంగా 43.8, కనిష్టంగా 36.8 గా నమోదయింది. కాగా ఆదివారం నల్లగొండ జిల్లాలోని తిప్పర్తి మండలం పజ్జూరులో అత్యధికంగా గరిష్ట ఉష్ణోగ్రత 45.6, కనిష్ట ఉష్ణోగ్రత 35.9 గా నమోదుకాగా దామరచర్లలో సోమవారం అత్యధికంగా 45.3, కనిష్టంగా37.7 ప్రమాదకర హెచ్చరికను సూచిస్తుంది.

ఉదయం నుంచి భగభగలు..

ఉదయం 8 దాటిందంటే చాలు మండుతున్న ఎండ సాయంత్రం ఆరు దాటిన తన ప్రతాపాన్ని చూపుతోంది. మధ్యాహ్నం పూట నిప్పుల కొలిమిలా మారుతుంది. అత్యవసర పరిస్థితి అయితే తప్ప జనాలు బయటకు రాలేని పరిస్థితి. ఇక మధ్యాహ్నం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బానుడి ప్రతాపంతో ఎక్కడ చూసినా కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తుంది. ఉపాధి కూలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు, వీధి వ్యాపారులు, కూరగాయలు అమ్మేవారు ఇలా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.





ప్రమాద గంటికలు...

వాతావరణ శాఖ లెక్కల ప్రకారం ఎండ తీవ్రత ఆధారంగా ప్రమాద స్థాయిని అంచనా వేస్తారు. 35 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతగా నమోదైతే దానిని సాధారణంగా పరిగణిస్తారు. 35 నుండి 40 డిగ్రీల వరకు నమోదైతే ఓ మోస్తారు ఉష్ణోగ్రతగా గుర్తిస్తారు. 40 నుంచి 45 డిగ్రీల వరకు ప్రమాదకరంగా భావిస్తారు. ఇక 45 డిగ్రీలు దాటిందంటే హెచ్చరికలు జారీ చేస్తారు. అత్యవసర పరిస్థితి తప్ప బయటకి వెళ్లకుంటే మంచిది. బయటకి వెళ్లాల్సి వచ్చినా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.



స్వీయ రక్షణే శ్రీరామరక్ష...

ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్నందున అ త్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకుండా ఉంటేనే మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తప్పని పరిస్థితులలో వెళ్ళవలసి వచ్చిన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ మాత్రం అసౌకర్యంగా అనిపించిన ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని సూచిస్తున్నారు.

20న అమరవీరుల స్మారక భవన ప్రారంభోత్సవం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న బొందు పెద్ద నరసింహ అమరవీరుల స్మారక భవనంను ఈనెల 20న ప్రారంభోత్సవంకు మునుగోడు నియోజకవర్గంలోని సీపీఐ(ఎం) నాయకులతో పాటు రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు వేలాదిగా హాజరై విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. సోమవారం ఆ గ్రామంలోని సీపీఐ(ఎం) నాయకులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పెత్తందారు వ్యవస్థ కొనసాగుతున్న సమయంలో దొర పెత్తందారుల వ్యవస్థను నిర్మూలించేందుకు గ్రామంలోని ఎంతోమంది అమరవీరులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తిరుగుబాటు చేసిన చరిత్ర కల్వకుంట్ల గ్రామానికి ఉందన్నారు. అమరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. అమరుల భవన ప్రారంభోత్సవానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, కల్వకుంట్ల గ్రామ కార్యదర్శి నారగోని నరసింహ, మాజీ సర్పంచ్ సింగపంగా గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5 నుండి భౌతికవేలం

- మే 25 న ప్రీ బిడ్ సమావేశం
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డి గూడ గ్రామంలో రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు జూన్ 5 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు ఐదవ విడత భౌతిక వేలం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు .వేలం నియమ నిబంధనలు, ప్రక్రియపై అవగాహన కలిగించేందుకు మే 25న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నేటి ప్లాట్‌లు, సెమీ పినిష్డ్ గృహాలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో భౌతిక వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాలుగు విడతలుగా నిర్వహించిన వేలం తర్వాత మిగిలిన 59 ఓపెన్ ప్లాట్‌లు, 209 పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ ప్లాట్లకు చదరపు గజానికి 6 వేల రూపాయలు, పాక్షిక నిర్మాణం అయిన గృహాలు నిర్మాణ దశలు అనుసరించి చదరపు గజంకు 6 వేల రూపాయల నుండి 10 వేల 500 రూపాయలు అప్ సెట్(కనిష్ట) ధరగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ భౌతిక వేలం లో పాల్గొనే వారు రూ.10 వేలు ఈఎండీ జిల్లా కలెక్టర్ పేరున చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు. వివరాలకు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీని 9154339209 సంప్రదించాలని కోరారు.

రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికే సీఎం కప్

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-దామరచర్ల



క్రీడలను ప్రోత్సాహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడలను నిర్వస్తున్నట్లు ఎమ్మెల్యే భాస్కర్‌రావు తెలిపారు. దామరచర్ల మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ క్రీడాకారులతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిని రవితేజ, జెడ్పీటీసీ లలిత హాతిరాం నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు డీ. నారాయణరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, బాల లక్ష్మి సత్యనారాయణ, పెద్ద కోటి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డీ.వెంకటేశ్వర్లు, పడిగేపాటి శ్రీనివాస్‌రెడ్డి, భైరం నర్సయ్య, కృష్ణయ్య, గుగులోతు వీరబాబు, ఎంపీడీఓ జానయ్య, కందుల నాగిరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



ప్రతిఒక్కరూ క్రీడాస్ఫూర్తిని అ లవరచుకోవాలని, క్రీడ లతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కొటిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2023 సీఎం కప్ ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ప్రశాంతత స్నేహ భావం పెంపొందు తుందని, ప్రశాంత వాతావరణంలో క్రీడలు నిర్వహించాలని తెలిపారు. క్రీడాకారులతో వాలీబాల్ ఆడి స్ఫూర్తి నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, స్థానిక ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జానీవెంకటేశ్వర్లు, ఉప సర్పంచులు చిరంజీవి, విక్రంరెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, అనుముల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, మండల యువ నాయకులు వినయ్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు హైమద్ అలీ, మాజీ ఎంపీపీ అల్లిపెద్ది రాజు, పగడాల సైదులు, నడ్డి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

రద్దు తగదు..!

- ఇన్‌వార్డుకు పెరిగిన క్యూ లైన్
- ప్రజావాణి రద్దుతో అక్కడే ఫిర్యాదులు అందజేత
- వెంటనే పునరుద్ధరించాలని ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా అధికార యంత్రాంగం యాసాంగి వరి ధాన్యం సేకరణ, కొనుగోలులో నిమగ్నమై ఉన్నందున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని గత రెండు వారాలుగా రద్దు చేశారు. సమస్యల పరిష్కారం కోసం తప్పనిసరి పరిస్థితిలలో కలెక్టరేట్‌కు వచ్చిన బాధితులు ఇన్వార్డ్ సెక్షన్‌లో తమ ఫిర్యాదులను అందజేసి వేను తిరుగుతున్నారు. గత రెండు వారాలుగా ప్రజావాణి నిర్వహించకపోవడంతో జిల్లా నలుమూల నుండి వివిధ సమస్యలపై కలెక్టరేట్ వచ్చిన బాధితులతో ఇన్వార్డుకు క్యూలైన్ పెరిగింది. ధాన్యం సేకరణ పేరుతో ప్రజావాణి రద్దు తగదని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీల పేరుతో అధికారులు ప్రజావాణిని రద్దు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎక్కడ సజావుగా జరగడంలేదని ప్రతిరోజు రైతులు ఏదో ఒక చోట రోడ్లెక్కి ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అలాంటప్పుడు అధికారులు కొనుగోలు కేంద్రాల తనిఖీల పేరుతో ప్రజావాణి రద్దు చేయడం సరైనది కాదంటున్నారు. ప్రజావాణి వెంటనే పునరుద్ధరించాలని కోరుతున్నారు.

క్రీడలు దేహదారుడ్యాం పెంచుతాయి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



యువకులు నిత్యం దైనందిక జీవనంలో పనులతో సతమతమవుతూ మానసికంగా ఇబ్బంది పడకుండా క్రీడలతో శారీరక శ్రమ చేయడం వల్ల దేహ దారుఢ్యం పెంపొందించుకోవచ్చు అని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేడు సెల్ ఫోన్లతో సతమతమవుతున్న క్రమంలో క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఒక గంట సేపు అయినా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండగోని యాదగిరిగౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. వెంకయ్య, తహసిల్దార్ పులి సైదులు గౌడ్, స్థానిక ఎస్సై సైదాబాబు, మండల పరిషత్ విస్తరణ అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి, నరసింహ, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, బెండలపహాడ్ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, పీడీ రామస్వామి, పిఈటిలు నాగమణి, శ్రీదేవి, జ్యోజి రాణి నరేందర్, కుమార్, గణేష్ వెంకటేష్, మహేష్, పంచాయతీ కార్యదర్శులు సుభానుద్దీన్, సైదిరెడ్డి, అలంధర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ భాస్కర్ రెడ్డి, విజయ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుకు వేగవంతమైన చర్యలు

- అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్/చిట్యాలటౌన్



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సంబంధిత అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు పలు మండలంలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు, రవాణా, అన్ లోడింగ్ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. తిప్పర్తి మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం సందర్శించారు. కొనుగోలు కేంద్రం నుండి సేకరించిన ధాన్యం రవాణా చేసేందుకు లారీలతో పాటు, ట్రాక్టర్‌లు కూడా వినియోగం చేస్తూ రవాణా, అన్ లోడింగ్ వేగంగా జరిగేలా తహశీల్దార్‌లు, పౌర సరఫరాల డీటీలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కొనుగోలు కేంద్రం నుండి రవాణా ,మిల్లు వద్ద అన్ లోడింగ్ చేయుటకు నల్గొండ రామ లక్ష్మణ్ రైస్ మిల్లులో ఉన్న గోదాంలలో నిల్వతో పాటు తిప్పర్తి మార్కెట్ కమిటీలో గోదాంను కేటాయించి అన్ లోడింగ్ ఏర్పాటు ప్రారంభించారని, మిల్లు వద్ద నే కాకుండా మార్కెట్ యార్డ్ గోదాం కేటాయింపు తో ధాన్యం అన్ లోడింగ్ త్వరగా జరుగుతుందని తెలిపారు. చిట్యాల మండలంలో పలు గ్రామంలలో రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి లారీలు నుండి ధాన్యం దింపుకునే ప్రక్రియను పరిశీలించారు. చిట్యాల మండలం లో చిట్యాల గ్రామం లో హనుమాన్ రైస్ మిల్,వెంకటేశ్వర రైస్ మిల్,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్, వని పాకల గ్రామంలో వరలక్ష్మి రైస్ మిల్, వట్టిమర్తి గ్రామంలో ఉదయ్ రైస్ మిల్, సిద్దార్థ రైస్ మిల్లులు తనిఖీ చేశారు. ధాన్యం అన్ లోడింగ్ త్వరగా చేయాలని మిల్లర్‌లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీఓ జయ చంద్రారెడ్డి, జిల్లా పౌర సరఫరాల డీఎం నాగేశ్వర్ రావు, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, తిప్పర్తి తహశీల్దార్ కృష్ణయ్య, పౌరసరఫరాల అర్ఐ లింగ స్వామి తదితరులు ఉన్నారు.

అమరుల కోసం అసురులపై సమరం


నవతెలంగాణ-నాంపల్లి



అమరుల కోసం అసురులపై సమరం అనే నినాదంతో సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధనకోసం మలిదశ ఉద్యమంలో అమరులైన అమరవీరుల త్యాగాలను మరిచి కేసీఆర్ ప్రభుత్వం కుటుంబ పాలన చేస్తుందన్నారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో అమరవీరుల భవనాన్ని ప్రభుత్వమే నిర్మించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద అమరవీరుల స్థూపాలను ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల కమిటీ చైర్మెన్, గొల్ల కురుమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మాలిగ యాదయ్య, ఉత్సవాల కమిటీ మునుగోడు ఇన్‌చార్జి, ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగ, బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ నాయకులు నాగేంద్ర, బిఎస్పీ మండల అధ్యక్షులు పల్లేటి వినోద్ కుమార్, ఉత్సవాల కమిటీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెపాక వేలాద్రి, దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుసిపాక వెంకటయ్య, బీఎస్పీ నాయకులు పృథ్వి, బీజేపీ నాయకులు గాదెపాక రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీను, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

17న కామినేనిలో ఉచిత గుండె హెల్త్ చెకప్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కామినేని విద్యా వైద్య కళాశాల నార్కట్‌పల్లిలో కామినేని ఎల్బీనగర్ ఆధ్వర్యంలో ఈనెల 17న ఉచిత గుండె హెల్త్ చెకప్ నిర్వహించనున్నట్లు ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారావు, కామినేని గ్రూప్ ఆఫ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ కే.సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక కామినేని వైద్య విద్యా కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అనుకోకుండా వయసుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధితో వయసుతో సంబంధం లేకుండా అనేకమంది మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. గుండె సంబంధిత వ్యాధులతో మరణాల శాతాన్ని తగ్గించడానికి ముందస్తుగా గుండె సంబంధిత వ్యాధుల గురించి తెలుసుకోవడానికి నల్లగొండ జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రజలకు గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఉచితంగా ఆర్బీఎస్, ఈసీజీ, టుడికో, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే కామినేని వైద్య విద్య కళాశాల ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించి సుమారు 3000 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. నార్కట్‌పల్లి కామినేని వైద్య విద్య కళాశాలలో గ్రామీణ ప్రాంత వాసులకు ఉచితంగా గుండె సంబంధిత వైద్య పరీక్ష నిర్వహించేందుకు నిపుణులు అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు 94910 38 393 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక మార్కెటింగ్ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కట్టంగూర్

ఐకెపి, వీవోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 29వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గన్న సోమవారం పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విఓ ఏ లను సెర్ప్ ఉద్యోగాలుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు బండ నాగమణి, పొడిచేటి సులోచన,కే.సుజాత తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

నవతెలంగాణ-కేతెపల్లి



క్రీడలు స్నేహ భావంను, శారీరక దారుఢ్యంను, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సీఎం కప్పు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కరణ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న యాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువజన నాయకుడు అకాల మృతి

- వేలాదిగా తరలివచ్చిన యువకులు
- అశ్రునివాళ్ళ మధ్య అంతిమయాత్ర



మిర్యాలగూడ :మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురంకు చెందిన యువజన నాయకుడు మహమ్మద్ జునైద్ (30) ఆదివారం రాత్రి హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని మిర్యాలగూడకు తరలించారు. నల్లగొండ వై జంక్షన్ నుండి వందలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఇస్లాంపురంలోని అతని స్వగృహంలో మృతదేహాన్ని ఉంచగా పట్టణం పట్టణ శివారు ప్రాంతాలు, నల్లగొండ, హైదరాబాద్ ప్రాంతాల నుండి వేలాది మంది యువకులు జునైదును చివరిసారిగా చూసేందుకు తరలివచ్చారు. జునైదు నివాసం వద్ద పరిసర ప్రాంతాలలో యువకులతో కిక్కిరిసి పోయింది. సోమవారం సాయంత్రం చిన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం రాజీవ్ చౌక్ మీదుగా ముస్లిం ఖబరస్థాన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో వేలాది మంది హాజరు కావడంతో ఆశ్రునివాళ్ళ మధ్య జునైద్‌కు వీడ్కోలు పలికారు. జునైదు మృతి పట్ల పట్టణంలోని యావత్ యువత దృక్భాంతి గురయ్యారు. కరోనా సమయంలో ఎంతోమంది పేదలకు అన్నదానం చేసి ఆదుకున్నారు. కాగా జునైదుపై మిర్యాలగూడ హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి.మృతదేహాన్ని ఎమ్మెల్యే భాస్కరావు, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.కాగా ఆసమయంలో బంధువులు, కుటుంబసభ్యులు,స్నేహితులు మృతిపై అనుమానం వ్యక్తం చేయగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయమని ఎమ్మెల్యే భాస్కర్‌రావు సూచించారు.ఆయన సూచనల మేరకు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఏరియాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు.

నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నల్లగొండ ఎంపీపీ మనిమిద్దె సుమన్ డిమాండ్ చేశారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. భూములు కోల్పోయిన దళిత, గిరిజన, యాదవులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహేందర్, జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కార్యదర్శి గోదా కృష్ణారెడ్డి, తంగెళ్ల సత్తిరెడ్డి, కందుల నరసింహారెడ్డి, పుట్టల గురవయ్య, బాధితులు మంద నాగేంద్రబాబు, కోటరాజు, మంద మధు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ చూపాలి

నవతెలంగాణ-చండూరు



వీఓఏల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు వీఓఏల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఉన్న గ్రామాలలో సేవ చేస్తున్న వీఓఏల కృషిని వెంటనే ప్రభుత్వం గుర్తించి, సేవలను క్రమబద్ధీకరించి, ప్రభుత్వ ఉద్యోగులుగాగుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలనివారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షులు పడసబోయిన యాదగిరి, మండల కార్యదర్శిఅహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, సుగుణ, జక్కలి యాదమ్మ, లెంకల రాణి, మాదగొని అరుణ, బోయపల్లి అమృత, గుడిసె కవిత, పుష్ప కుమారి, ఆవులసులోచన, మోక్షరాణి, నారపాక నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మాతృ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు, శ్రీనివాస్లు గుప్తలు మాట్లాడుతూ ప్రపంచంలో అమ్మను మించిన దైవం లేదని అమ్మ గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మొక్క పృథ్వి కుమార్, తమన సుజాత, పెండ్యాల నాగరాజు, పద్మ, సాయి, సుహాసిని, స్రవంతి, శ్రీనివాస్, ఉప్పల్, అంచు సతీష్, చేపూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బుచ్చయ్యకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నూతనకల్

మండలంలోని మిర్యాల గ్రామానికి చెందిన పెద్దింటి బుచ్చయ్య ఖమ్మం క్యూర హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యేగాదరికిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు సర్పంచ్ కనకటి సునీతవెంకన్న రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్, దేవాలయ చైర్మెన్ కనకటి వెంకన్న, ఉపసర్పంచ్ మన్నెం రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దింటి మధు,మన్నెం సైదులు,కాట్ల సైదులు, కనకటి లింగయ్య, కనకటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.





మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యం

నవతెలంగాణ-చివ్వెంల

మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడమే సీఎం కప్ క్రీడాపోటీల లక్ష్యమని ఎంపీపీ ధరావత్ కుమారిబాబు నాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ - 2023క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు.టాలెంట్ ఉండి గ్రామాలకే పరిమితమవుతున్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, వారిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్-2023 క్రీడాపోటీలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో లక్ష్మి,జెడ్పీటీసీ భూక్యాసంజీవ్‌నాయక్, సర్పంచ్ జూలకంటి సుధాకర్‌రెడ్డి, హనుమంతరావు, ధరావత్‌బాబునాయక్, వివిధ గ్రామాల క్రీడాకారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు..



లబ్దిదారులకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని మండలం తొండ గ్రామంలో దళితబంధు లబ్దిదారులకు న్యాయం జరగాలని కోరుతూ లబ్దిదారులతో కలిసి అఖిలపక్ష నాయకులు సోమవారం కలెక్టర్ వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు అఖిలపక్షనాయకులు మాట్లాడారు.మండలంలోని తొండ గ్రామంలో దళితుల బందు పథకంలో భాగంగా గేదెల యూనిట్‌కు సంబంధించి కొంతమంది లబ్దిదారులకు రూ.10లక్షలకు నాలుగుగేదెలు ఇవ్వడాన్ని కలెక్టర్‌కు వివరించామన్నారు.స్పందించిన కలెక్టర్ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. తదుపరి ఎస్సీ కార్పొరేషన్‌ఈడీ అధికారి శిరీషకు ఆదేశాలు జారీ చేశారు.అఖిల పక్ష నాయకులు కలిసి మండలంలో జరిగిన అవకతవకలను ఈడీకి వివరణాత్మకంగా వివరించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి జీఎస్టీ పేరుతో లబ్దిదారుల నుండి తీసుకున్న డబ్బులను రికవరీ చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న,కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సొజు నరేష్,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడెం లింగన్న, బీజేపీ నాయకులు ధరావత్ సంతోష్‌నాయక్,వైఎస్ఆర్‌టీపీ నాయకులు ఏపూరి యాకన్న, చింతకుంట్ల పరమేష్, ఎంసీపీఐ నాయకులు నలుగురి రమేష్, ఉమ్మడి జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, లంబాడీ హక్కుల పోరాటసమితి నాయకులు గుగులోతు శ్రీను, సీపీయూఐ నాయకులు కుక్కల సోమేశ్, పల్లెర్ల రామచంద్రు, ఇటికాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యార్థులకు ఉచితంగా చెస్‌ఆటలో శిక్షణ

నవతెలంగాణ-సూర్యాపేట

వేసవికాలంలో విద్యార్థులకు ఉచితంగా చెస్‌ఆటలో శిక్షణ ఇస్తున్నామని వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి పావని కృపాకర్ అన్నారు.సోమవారం స్థానిక విద్యానగర్‌లోని గండూరి రామస్వామి వాటర్‌ప్లాంట్ వద్ద నిర్వహించిన చెస్ క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు.ఈనెల 4 వ తేది నుండి ప్రతిరోజూ ఉదయం విద్యార్థులకు వేసవికాలంలో చెస్ నందు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.వేసవికాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్‌లతో తమ సమయం వృథా చేసుకోకుండా ఉండాలనే ఉద్దేశంతో చెస్‌లో శిక్షణ అందజేస్తున్నట్టు చెప్పారు.ప్రతిరోజూ దాదాపుగా 100 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తెగిన కండరానికి చికిత్స

•హెల్తీ పే హాస్పిటల్ మరో ఘనత

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్య సేవల్ని హెల్తీ పై హాస్పిటల్ అందిస్తుంది.పట్టణంలో ఏడవ వార్డు సీతారాంపురంకు చెందిన వేముల నర్సయ్య,కనకమ్మల దంపతుల కుమారుడు వేముల కుమారస్వామిగౌడ్ వృత్తిరీత్యా గీత కార్మికునిగా పనిచేస్తున్నాడు.కాగా మూడు నెలల కింద కుడిభుజం కండరం (టెన్డాన్) దెబ్బతినడంతో చేయి పూర్తిగా లేవ లేని స్థితిలో పడిపోయింది.ఈ క్రమంలో ఆయన పట్టణంలో కొన్ని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్స్ తిరిగి దాదాపు రూ.లక్షన్నర ఖర్చు చేసుకున్నప్పటికీ చేయి మెరుగుపడలేదు.అలాంటి దుస్థితిలో చేయి మరింత బాధ పెట్టడంతో హైదరాబాద్‌లో ఉన్న ఒక ప్రముఖ పేరున కార్పొరేట్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు కుమారస్వామిని తీసుకెళ్లారు.అక్కడి డాక్టర్లు సమస్యను సరిగ్గా గుర్తించినప్పటికీ ఆపరేషన్‌కు రూ.4లక్షల వరకు అడగడంతో చేసేదేమీ లేక వారు వెనుదిరిగి వచ్చారు.చివరి ప్రయత్నంగా సూర్యాపేటలోని హెల్తీపై హాస్పిటల్‌కు రాగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన హెల్తీ పై హాస్పిటల్ వైద్యబృందం ఆర్తోస్కోపీ ద్వారా ఆర్థోపెడిక్ టెన్డాన్ రిపేర్ విత్ యాంకర్స్ ప్రక్రియలో విజయవంతంగా మూడు రోజుల కింద ఆపరేషన్ పూర్తి చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం డిశ్చార్జి అవుతున్న సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చాలా తక్కువ వ్యయంతోనే ఆపరేషన్ చేశారని, ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంగా ఉన్నానని వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా శాలిని

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా రాచర్ల శాలిని సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈమె గతంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ జూనియర్ సివిల్‌జడ్జిగా పనిచేస్తూ బదిలీలో భాగంగా తుంగతుర్తికి వచ్చారు.ఈ మేరకు ఆమెకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసింది.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పూల్‌సింగ్,న్యాయవాదులు జ్ఞాన సుందర్,జిలకర చంద్రమౌళి, రాజారాం,సతీష్‌ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లపై సమగ్ర విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మోతె మండలం ఉమ్మడి రావిపహాడ్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలపరిధిలోని ఉమ్మడి రావిపహాడ్ గ్రామపంచాయతీలో నిర్మించిన 40 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లోపించిందన్నారు.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అలాకాకుండా వ్యవసాయ భూములు,ఇండ్ల స్థలాలు, గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు, ఆర్థికంగా ఉన్నవారికి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లు కేటాయించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలోకి తొక్కి అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అనర్హులకు చోటు కల్పించారని విమర్శించారు.ఈ విషయమై అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.వెంటనే అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టి అనర్హులను తొలగించి వారి స్థానంలో అర్హులకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అఖిలపక్ష పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ హేమంత్ పటేల్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు సోమగాని మల్లయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు, చేగువేరా, బీఆర్ఎస్ గ్రామ నాయకులు పొడపంగి రమేష్,కాంగ్రెస్ గ్రామ నాయకులు పొడపంగి ప్రభాకర్,నాయకులు సంద్ర మధు,కాంపాటి దిలీప్‌కుమార్, మందరవి, ఇట్టమల్ల సుగుణమ్మ, చాట్ల నాగమణి, ఎల్లుట్ల ఉప్పలమ్మ, పొడపంగి వెంకమ్మ, కొండ రమణ, నిమ్మల పద్మ ,పెరుమాండ్ల నాగమణి, పానగంటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



యువత క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

•ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

యువత క్రీడ స్ఫూర్తిని కలిగి, చెడు వ్యసనాలకు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండి దేశ హితమే తమ అభిమతం చేసుకోవాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని టేకుమట్ల గ్రామంలో మండల స్థాయి సీఎంకప్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.క్రీడలతో మానసికోల్లాసం, శారీరకదారుఢ్యం సంతరించుకుం టుందని తెలిపారు.యువత అడుగులు ప్రగతికి మలుపు కావాలన్నారు.వారి లక్ష్యం అంతిమంగా దేశ క్షేమానికి ఉపయోగపడాలన్నారు.ఓటమి గెలుపునకు నాంది కావాలని ఆకాంక్షించారు.క్రీడాకారులు సోదరభావాన్ని,స్నేహాన్ని అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ పరిక నాగభూషణం,సీఐ సోమనాథ్‌సింగ్, ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం, వైస్‌ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు,గ్రామ సర్పంచ్ పిండిగా పద్మ నాగేందర్ ,ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంఈఓ,శైలజ,ఎస్సై ఆర్.సాయిరాం,ఆర్ఐ రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పీఈటీలు మల్లేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామలింగారెడ్డి,అరుంధతి, ఉపేందర్, రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరావు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వీ.నరసింహరావు, ఏఐకేఎంఎస్ నాయకులు మట్టపల్లి అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ ను తక్షణమే తొలగించాలని వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మహిళా రెజ్లర్స్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా భూషణ్ సింగ్ పై చర్యలు తీసుకోకపోవడంతో మూడు మాసాల తరువాత ఆందోళన చేస్తున్న వీరి పోరాటానికి మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మే 12 నుండి 17 వరకు జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం,బ్రిజ్ భూషణ్ దిష్టి బొమ్మలు దగ్ధం నిరసనలు తెలియజేయాలని వారు పిలుపునిచ్చారు. మల్లయోధుల ఆరోపణలపై విచారణ జరిపిన పర్యవేక్షక కమిటీ ఫలితాలను బహిర్గతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చూస్తున్నామని వారన్నారు. డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ తో పాటు డబ్ల్యుఎఫ్ఐలో పనిచేస్తున్న మరికొందరు కోచ్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ప్రముఖ మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదు తీవ్ర ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. తక్షణం బ్రిజ్ భూషణ్‌ను తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, సీఐటీయూ నాయకులు నక్క గోపి, వెంకన్న, ప్రజా సంఘాల నాయకులు వీరబాబు, ప్రతాప్, రాములు, సైదులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఆర్‌ఈజీఎస్ శాఖ అధికారులతో ప్రగతి రివ్యూ సమావేశం

హుజూర్‌నగర్:పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గం పరిధిలోని ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవోలు మాట్లాడుతూ మండలాల వారిగా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరించారు. నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్లాంటేషన్ త్వరలో చేయబోతున్నామన్నారు. ఇప్పటికే సర్వే పూర్తి చేశామని త్వరలో 14 లక్షల 93 వేల మొక్కల ప్లాంటేషన్ కోసం పని ప్రారంభమవుతుందన్నారు. నియోజకవర్గంలో 29 క్రీడా ప్రాంగణాలను పూర్తి చేశామన్నారు. పల్లె ప్రకృతి కేంద్రాలు సెగ్రీ గేషన్ షెడ్లు పూర్తి చేశామని తెలిపారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో జాబ్ కార్డులు ఉన్నవారందరికీ పని దినాలు కల్పించాలన్నారు. శాఖాపరమైన లక్ష్యాలను పూర్తి చేయడానికి ఉద్యోగస్తులు నిబద్ధతతో అంకిత భావంతో పనిచేయాలని గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఏపీవోలు పాల్గొన్నారు.

ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్

•ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిని నైపుణ్యాన్ని వెలికితీయాలానే ఉద్దేశ్యంతో సీఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, నాయకులు వెంపటి మధుసూదన్, పట్టణ కౌన్సిలర్లు ఖదీర్ భాష, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో విజయ శ్రీ, మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్, సర్పంచ్ సురేష్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడా స్ఫూర్తితో ముందు కొనసాగాలి

చిలుకూరు:క్రీడా స్ఫూర్తితోనే ముందుకు కొనసాగాలని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సీఎం క్రీడా కప్ పోటీలను ఆయన ప్రారంభించిన మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశంతోనే ఈ పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొండ సైదయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్.కె మౌలానా, పీఏసీఎస్ చైర్మెన్ అలస కాని జనార్ధన్, రైతు మండల సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ సురేష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలి

•ఐదవ స్థాయి సంఘం చైర్‌పర్సన్ చింతారెడ్డి చంద్రకళ



సూర్యాపేటకలెక్టరేట్:జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ చేసి, వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఐదోస్థాయి సంఘం మహిళా శిశు సంక్షేమం చైర్‌పర్సన్ చింతారెడ్డి చంద్రకళ అన్నారు.సోమవారం జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.సీడీపీఓలు, సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ సరైన పోషకాహారం అందించి పిల్లల ఆరోగ్యస్థాయిని మెరుగుపర్చేందుకు కృషి చేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలు చిరుధాన్యాల ను ప్రోత్సహించాలన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యత అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని, అందుకుగాను 1098కు ఫోన్ చేసి వివరాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.సురేష్ , జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జ్యోతిపద్మ,డీఆర్డీఏ అడిషనల్ పీడీ సంజీవరావు, జిల్లా ప్రాదేశిక సభ్యురాలు కన్నా సురాంబ, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రయివేట్ కార్మికులకు ఇండ్ల పట్టాల పంపిణీ

హుజూర్‌నగర్:మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల ఎన్సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీలో గత 30 సంవత్సరాలుగా ప్రయివేట్ కార్మికులుగా పనిచేస్తున్న నిరుపేద కుటుంబాలకు 60 మందికి సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మఠంపల్లి మండల నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, మట్టపల్లి గ్రామ సర్పంచ్ దాసరి విజయలక్ష్మి, ఉపసర్పంచ్ డీ.రంగరాజు, కంబాల మురళి, దాసరి వెంకటేశం, ఆలేటి నాగలక్ష్మి, పరశు రాం, అయ్యప్ప, అనంతరెడ్డి శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ అర్చకునికి పట్టువస్త్రాలతో పాటు రైస్‌బ్యాగ్ పంపిణీ

తిరుమలగిరి: తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం క్లబ్ సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు రమాదేవి పెండ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ వారు ఇమ్మడి వెంకటేశ్వర్ల దంపతులను శాలువాలతో సన్మానించారు.అనంతరం తిరుమలగిరి శివాలయంలోని అర్చకునికి, అర్చకుని సతీమణికి నూతన పట్టువస్త్రాలు, రైస్‌బ్యాగ్‌ను, మార్గం ప్రేమలత ట్రస్ట్ నుండి మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, సభ్యులు డీసీ లయన్ పద్మారెడ్డి, లయన్ గణేష్, లయన్ టీ.లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

•గిరిజన విద్యార్థులకు 75 సీట్లు మంజూరు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

2023-24 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద సూర్యాపేట జిల్లాకు 75 సీట్లు మంజూరు చేశామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈపథకంలో 3వ తరగతికి 38 సీట్లు, 5వ తరగతికి 19 సీట్లు, 8వ తరగతికి 18 సీట్లు కేటాయించామని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.దరఖాస్తు చివరి తేదీ 02.06.2023. దరఖాస్తు ఫారాలను ఈ నెల 18 నుంచి జూన్ 02 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం, రూమ్ నెంబర్ 45, దురాజ్‌పల్లిలో ఉచితంగా పొందాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన ధ్రువీకరణ పత్రాలు,ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల బోనఫైడ్, పాస్‌ఫొటో జతపర్చాలని కోరారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి

ఇక్కిరి ధర్మన్న వర్థంతిసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు నియోజకవర్గంలోని తెలంగాణభవన్‌లో నిర్వహిస్తున్న సీపీఐ(ఎంఎల్)సీనియర్ నాయకులు టంగుటూరు మాజీ సర్పంచ్ ఈక్కిరి ధర్మన్న 18వ వర్థంతిసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య కోరారు.సోమవారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ధర్మన్న కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య,శ్రీకాంత్, అరుణ్‌కుమార్,ఉపేందర్,మహేందర్‌రెడ్డి, మైసయ్య ,సత్తయ్య, మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరేణిగూడెంలో రెండో విడత 'కంటివెలుగు'

నవతెలంగాణ-మోటకొండూర్

మోటకొండూర్ మండలంలోని కదిరేనిగూడెం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేముల పాండు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండ్రోజుల పాటు కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాశం నర్సింహ, వార్డు సభ్యులు వేముల విట్టల్, రాంపల్లి సాయమ్మ ,వైద్యాధికారి తేజ,ఆప్తో మెట్రిక్స్ నరేష్, డీఈవో ధరణి,సూపర్వైజర్ కృష్ణారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ అంజయ్య ఏఎన్ఎం, నిర్మల,ఆశా కార్యకర్తలు సునీత,సావిత్రి,జానమ్మ పాల్గొన్నారు.



జిల్లా రైస్‌మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా యాసంగి 2022-23 ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్న తీరుపై చర్చించేందుకు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్‌రెడ్డి జిల్లా రైస్‌మిల్లర్లతో , జిల్లా యంత్రాంగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైస్‌మిల్లర్లు తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని, ధాన్యం దిగుమతిలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.రైతులు ధాన్యమును ఆరబెట్టి , తూర్పార బట్టి తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు, టెక్నికల్ సిబ్బంది ఎలాంటి అలసత్వం చూపినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను మిల్ పాయింట్‌కు పంపకుండా సెంటర్ నిర్వాహకులు పరిష్కరించాలన్నారు.తూకం వేసిన వడ్లను ఏ రోజుకా రోజు కేటాయించిన మిల్లులకు రవాణా చేయాలని సూచించారు. మిల్లర్లు కూడా ధాన్యాన్ని ఏ విధమైన కొర్రీలు పెట్టకుండా, తరుగు తీయకుండా, జాప్యం లేకుండా దిగుమతి చేసుకొని అవకతవకలు జరగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఏ విధమైన సమస్యలు వచ్చినా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సీజన్ సజావుగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డీఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, డీసీఓ పరిమళాదేవి, డీఏఓ అనురాధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో చేరిన మాజీ సింగల్ విండో డైరెక్టర్,బీఆర్ఎస్ ప్రముఖ నాయకులు,ఎమ్మెల్యే అనుచరుడు పక్కీర్‌కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్డుసభ్యులు గుమ్ముల గణేష్, కళ్లెం ఇందిరా రాజిరెడ్డి, పసల.ఆరోగ్యమ్మ సంతోష్, 200 మందికి పైగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో అనంతారం గ్రామ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, మాజీ ఎంపీపీ ఎర్ర కళ్ళమ్మ శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర మహేష్, సల్ల పాండు, చిగురిపల్లి శ్రీనివాస్, మచ్చ మల్లేష్, పండుగ.వినయ్, దొనగిరి నితిన్ వేణు, గౌడ సంఘం అధ్యక్షులు మచ్చ. బాలకృష్ణ, రజక సంఘం అధ్యక్షులు సల్ల వెంకటేశ్, కట్కూరి ప్రదీప్, మొగుళ్ అంజి రెడ్డి, భాస్కర్ రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్, గుండె వంశీ, బుగ్గ వెంకటేశ్,కళ్లెం విజయ, పల్లేపటి.చంద్రమ్మ జయమ్మ జంగమ్మ,లక్ష్మి, విజయ,పద్మ,లలిత,రేణుక, అండాలు, లావణ్య, నాగారం యాదమ్మ,లక్ష్మి,కొల్లూరి.ఎల్లమ్మ, ఎడ్ల జంగమ్మ, కొంగల.శ్యామల, పిడుగు నర్సింహ, ఆంజనేయులు,మల్లయ్య, కళ్లెం ప్రదీప్,కొండల్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,రాజిరెడ్డి,సల్ల శ్రీనివాస్, రవి, పబ్బల వెంకటేశ్,నర్సింహ,జెట్ట గణేష్, జల్లి రాములు, మదిర.జంగయ్య,రేణిగుంట.గణేష్, సింగిరెడ్డి సుది,సందీప్, కర్నాకర్‌రెడ్డి,ఫకీర్‌సంజీవరెడ్డి, మల్లారెడ్డి, అఖిల్, కవడిఎల్లేష్, రాజు,మచ్చ వెంకటేశ్, భరత్‌గౌడ్, గుడే కుమార్,పైళ్ళ భాస్కర్‌రెడ్డి, వంగారాజు, చింతల సురేందర్, చేవెళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి,కొత్తపల్లి జంగయ్య,మహేష్, గుమ్ములా బాలరాజు, పాటి భాస్కర్‌రెడ్డి, తువల్లి.బాలింగం,మాధవ్, గుమ్మడిరాజు,సామల భాను,శివ, లింగాల సంపత్,బద్దం రాజు, పల్లేపాటి నర్సింహ, జహంగీర్, వెంకట్,సురేందర్,లింగం, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు..



ఘనంగా ఎంపీడీవో జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోఆలేరు ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీం, పంచాయతీ కార్యదర్శులు మహేందర్,మల్లేష్, కనకరాజు, రాహుల్‌రెడ్డి, ఇందిరా, స్వప్న, మీనా,శ్రీలత, సర్వర్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి,తిరుమలచారి, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని టంగుటూరు గ్రామంలో బోట్ల ఉమా, ఎలగందుల విజయలకు కల్యాణలక్ష్మీ పథకం నుండి మంజూరైన చెక్కులను వారికి సర్పంచ్ కట్టణ సమరసింహారెడ్డి, ఎంపీటీసీ జూకంటి అనురాధాఅనిల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకింది నర్సింహులు, వీఆర్ఏ వడ్డేపల్లి చక్రపాణి,కారోబార్ రామనర్సింహారెడ్డి,వెంకటేశ్వర్లు,రమేష్, కేశవులు, ఏలేందర్, యాదగిరి, శ్రావణ్,రమేష్, సత్యఋషి, శివ,రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని శారాజీపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో పుట్టల రత్నం చిలుకు సుజాతకు కల్యాణలక్ష్మీ కింద రూ.01,0116 మంజూరుకాగా ఆమెకు సర్పంచ్ బండ పద్మ పర్వతాలు ,ఎంపీటీసీ బత్తుల నరేందర్‌రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంతిమహేందర్, వార్డు సభ్యులు పసుపుల సురేష్, దూడల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 5 నుండి రేషన్‌డీలర్ల నిరవధిక సమ్మె



- కలెక్టర్‌కు సమ్మె నోటీస్ అందజేసిన డీలర్లు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

2023 సంవత్సరం జూన్ 5వ తేదీని రేషన్ డీలర్ల సమస్యను పరిష్కరించాలని, మిషన్ పెంచాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని కలెక్టర్ పమేలా సత్పతికి సోమవారం సమ్మెనోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా రేషన్‌డీలర్లు మాట్లాడుతూ మేము అతి తక్కువ కమీషన్‌తో బతకలేక,వదిలి వెళ్ళలేక అధిక వడ్డీలకు లోబడి రేషన్ షాపులను నడుపుతున్నామని తెలిపారు. మా జీవితాలు ఎదుగుబొదుగు లేక, ఆరోగ్యభద్రత లేక, పని భద్రత లేక ఎన్నో అవమానాలు భరిస్తూ మా బాధలను చెప్పుకోలేక, లేబర్ యాక్టుకు చెందక, దిగుమతి చార్జీలు సైతం మేము చెల్లిస్తున్నామన్నారు.ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి ప్రతి బస్తాకు 1 కేజీ నుండి 3 కేజీల బియ్యం తూకంలో తక్కువగా వస్తున్నందున నిర్వహణ భారం మోయలేక మా బాధలు బయటకు చెప్పుకోలేక, మనోవేధనకు గురవుతున్నామన్నారు.ఇది తట్టుకోలేక కొందరు రేషన్‌డీలర్లు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు.గత ప్రభుత్వంలో బియ్యంతో పాటు 9 రకాల నిత్యావసర వస్తువులు మ్యానువల్ ద్వారా డిస్ట్రిబ్యూషన్ చేసేవారమన్నారు.గ్రామములో చాటింపు ఇచ్చి వారం రోజుల లోపు పంపిణీ పూర్తి అయ్యేదనీ, మిగతా రోజులలో ఇతర పనులుచేసుకొని జీవనం గడిపేవారమన్నారు.ఈప్రభుత్వంలో ఈపాస్ మిషన్ ద్వారా నెలకు 25 రోజులు ప్రభుత్వ ఉద్యోగుల మారిదిగా మమ్ములను ఈ ప్రభుత్వం పని చేయిస్తుందన్నారు.పనికి తగ్గ కమీషన్, వేతనం ఇవ్వడం లేదన్నారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం నెలకు రూ.30 వేలు చెల్లించాలని సీఎంకేసీఆర్‌కు, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, సివిల్ సప్లయి చైర్మెన్ సర్దార్ రవీందర్‌సింగ్, రాష్ట్ర సివిల్ సప్లయి కమిషనర్‌ను కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రేషన్ యూనియన్ జిల్లాఅధ్యక్షులు రాజయ్య, మన్నె యాదగిరి, మల్లారెడ్డి, సర్వివెంకటేశ్‌గౌడ్, రమేశ్, రాజు, యాదయ్య, ఎల్లయ్య, ఉమాదర్శనరెడ్డి, సత్యనారాయణ, సంజీవ్‌రావు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలను ఆదుకోవాలి

- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనర్సు

నవతెలంగాణ-మోత్కూర్

ఆర్థికఇబ్బందులతో అప్పులపాలై అత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలోని పద్మశాలికాలనీలో సోమవారం వంగరి ధనమ్మ అధ్యక్షతన చేనేత కార్మికుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియాతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల చేనేతబీమా వర్తింపజేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూలు, రంగులు, రసాయనాలు, చేనేతవస్త్రాలపై జీఎస్టీ వేసి పన్నుల భారం మోపిందన్నారు.రోజంతా పని చేసినా కార్మికులకు కూలీ కూడా గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ద్వారా కార్మికులకు పని కల్పించాలని, నేసిన బట్టలను



టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో టెస్కోను పునరుద్ధరించి సహకారసంఘాల పాలకవర్గాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని, చేనేత పై జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలని, కార్మికులకు చేనేత బంధు అమలు చేయాలని, వర్క్‌షెడ్ నిర్మించుకోవడానికి రూ.5 లక్షలివ్వాలని కోరారు.ఈ సమావేశంలో చేనేతకార్మికసంఘం మండల అధ్యక్షుడు వంగరి రాములు, నాయకులు పసునూరినారాయణ, రేగోటియాదగిరి, రేగోటి శ్రీను, కస్తూరి సంజీవ, పసునూరి రమేష్, రేగోటీ ఉషారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కళాశాల మైదానాన్ని అన్ని క్రీడలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని వినతి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం కేవలం క్రికెట్ గ్రౌండ్‌గా కాకుండా అన్ని క్రీడలకు అనుగుణంగా తీర్చి దిద్దాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా భువనగిరి పట్టణానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆట స్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అన్నారు. ప్రస్తుతం దానిని అభివృద్ధి పేరిట కేవలం క్రికెట్ మైదానంగా మార్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు.గతంలో ఈ మైదానంలో హాకీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, షటిల్ మొదలగు ఆటలు కొనసాగేవని ఇక్కడ సాధన చేసిన అథెట్స్ ఎంతో మంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. అలాంటి క్రీడా మైదానాన్ని నేడు అధికార పార్టీ వారు తమ స్వలాభం కోసం కేవలం క్రికెట్ మైదానంగా మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని హెచ్చరించారు. ఎన్నో రోజుల నుండి ఇక్కడ హాకీ క్యాంపును ఏర్పాటు చేసి విద్యార్థులకు హాకీ క్రీడ ను నేర్పిస్తున్నారని వారు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో, రాణిస్తున్నారని గుర్తుచేశారు.గతంలో ఈ మైదానంలో రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే క్రీడలు కబడ్డీ ఖోఖో ఆటలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, భువనగిరి పట్టణంలో వేరే చోట ప్రభుత్వ స్థలంలో అవుట్‌డోర్ స్టేడియం ఏర్పాటు చేసి అక్కడ క్రికెట్‌క్రీడకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్, పట్టణ అధ్యక్షులు సాయినివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు వాహేద్, యూత్ కార్యదర్శి రాకేష్, నాయకులు రమేష్, లతీఫ్, వసీమ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి



భువనగిరిరూరల్: తెలంగాణ రాష్ట్ర మైనారిటీపాఠశాల, కళాశాలలోని నాన్‌టీచింగ్ కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కార్మికుల ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి నేరుగా ప్రభుత్వమే తీసుకొని వీరికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మైనారిటీ పాఠశాల, కళాశాలలో వివిధ కేటగిరీలలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.పలుడివ డాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా మైనారిటీ పాఠశాల, కళాశాలలో విధులు నిర్వహిస్తున్న నాన్ టీచింగ్ కార్మికులకు నేటికీ వేతనాలు పెంచకపోవడం విచారకరమన్నారు. కార్మికులందర్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు సయ్యద్ జహంగీర్, ఎండీ గౌస్, అసిఫ్, నఫీజ్ సుల్తానా, షాజియా, మహేశ్వరీ, రేణుక, సల్మా ఫార్జానా, వెంకటేష్, పుణ్యవతి పాల్గొన్నారు.



ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 15 ఫిర్యాదులను అందుకున్నారు.వాటిలో జిల్లా విద్యాశాఖ 1 , మండల పరిషత్ అధికారి 1, రెవెన్యూ 12, మున్సిపాలిటీ 1 స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వర్‌రావుచారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



డాక్టర్ ఎలేందర్‌కు సన్మానం

నవతెలంగాణ-మోటకొండూర్

మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబానికి చెందిన కురుమకులంలో జన్మించిన కంకల ఎలేందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు.ఉస్మానియా విద్యాలయంలో రిటైర్డ్ ప్రొఫెసర్ లాలయ్య పర్యవేక్షణలో 'సమాచారహక్కు చట్టం,దాని అమలు నల్లగొండ జిల్లా అధ్యయనం' అనే అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్ మాట్లాడుతూ కురుమ కులస్తులు విద్యా, ఉద్యోగాలలో ముందుండడం శుభసూచకమన్నారు.దేశంలోనే ఉన్నతమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ సాధించిన ఎలేందర్‌ను గ్రామప్రజలు,కురుమ కులస్తులందరూ అభినందించారు.ఈ కార్యక్రమంలో బాల్ద విటల్, భూమండ్ల బంగారి, బుగ్గనాగరాజు, కంకల ఇస్తారి,బీరయ్య, భూమండ్ల అశోక్, వట్టిపల్లిమధు,బుగ్గ మహేష్, దడిగ మధు, రేగు రమేష్, మల్గ రమేష్, బుగ్గ మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ ఉరేసుకుని ఆత్మహత్య

నవతెలంగాణ-తుర్కపల్లి

గుర్తుతెలియని మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ వెనక బాగాన గుర్తు తెలియని మహిళ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు పక్కా ఇంటి వాసులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని వీఆర్ఏ కనుక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించారు.



యాదవులను అవమానపరిచిన రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

ఆలేరురూరల్: యాదవులను అవమానపరిచిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం ఆలేరు రహదారి బంగ్లాలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రేవంత్‌రెడ్డి యాదవులకు క్షమాపణ చెప్పకుంటే ఈ నెల 19వ తేదీన జిల్లా రహదారుల దిబ్బంధం చేస్తామని హెచ్చరించారు.అప్పటికి క్షమాపణ చెప్పకపోతే లక్ష మంది యాదవులతో గాంధీభవన్ ముట్టడి చేస్తామని పేర్కొన్నారు.యాదవ కులవృత్తిని హేళన చేసిన రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పి తీరుతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,యాదవసంఘం నాయకులు సంగి వేణుగోపాల్ ,ఎక్స్ ఎంపీపీ ఉప్పలయ్య,జిల్లా నాయకులు శిరమైన వెంకటేష్,గాజుల చంద్రయ్య,రాజు, రాములు, నర్సింగ్, శ్రీనివాస్,ఉపేందర్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్'ఇండ్ల పంపిణీ పూర్తి వివరాలివ్వాలనివినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ మున్సిపాలిటీలో 1026 సర్వే నెంబర్‌లో నిర్మించిన 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కొందరు అనర్హులకు కూడా ఇండ్లు కేటాయించారని,కేటాయింపులకు సంబంధించి పూర్తి సమాచారం కోరుతూ, ఆర్టీఐ సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం స్థానికులు బండెల సుభాష్‌తో కలిసి తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఇండ్లకు అర్హుల జాబితాలో లేని,కొందరు అధికార పార్టీ వారికి అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినట్టు ఆరోపించారు. సామాజిక వర్గాల వారీగా 64 డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఎవరెవరికి కేటాయించింది, పంపిణీ పూర్తి సమాచారం వివరాలు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో డబుల్ బెడ్ రూమ్‌కు దరఖాస్తు చేసుకున్న ఎండి సర్వర్ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పిలాయిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం జిల్లాకు చెందిన కుసుమంచి మండలంలోని నరసింహులగూడెం గ్రామానికి చెందిన శీలం ఉపేందర్ (33)వృత్తిరీత్యా సొంత హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం పొందుతూ ఉన్నాడు.కాగా వరి కోతల సమయం కావడంతో తన సహాయకుడు డ్రైవర్‌గా షేక్ మస్తాన్‌తో కలిసి పిలాయిపల్లి గ్రామంలోని బందారపు రాములు ఇంట్లోకి వచ్చి పని చేసుకుంటూ ఉన్నాడు.ఆదివారం ఉదయం మస్తాన్‌తో కలిసి హార్వెస్టర్ మీద గ్రామంలోని వరి పొలం కోస్తూ ఉన్నాడు.మధ్యాహ్నం రెండు గంటల సమయంలోతాను ఇంటికి వెళ్లి మస్తాన్ కు తినడానికి అన్నం తీసుకుని వెళ్లిన ఉపేందర్ నాలుగున్నర అవుతున్నా కూడా రాకపోయేసరికి అనుమానం వచ్చి మస్తాన్ ఇంటికి వెళ్లి చూడడంతో లోపల నుండి గడియ పెట్టి ఉంది ఎంతకు కొట్టిన ఘడియ తెలవక పోయేసరికి పక్కనే ఉన్న కిటికీలు నుంచి చూసేసరికి ఉపేందర్ దూలానికి ఉరివేసుకొని కనిపించింది.వెంటనే ఇరుగుపొరుగు వారికి పోలీసులకు సమాచారం అందించిన ఎస్సై విక్రంరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఆసుపత్రికి తరలించారు.కాగా భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతుని భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



దాతల సహకారం మరువలేనిది

• లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేశ్‌చంద్ర

నవతెలంగాణ-సూర్యాపేట

లయన్స్ క్లబ్ అల్పాహారం కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ రమేశ్‌చంద్ర అన్నారు.డెంటల్ వైద్యులు పెద్దిరెడ్డి మహేష్ కుమార్తె ఈష పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక జనరల్ఆస్పత్రిలో రోగులకు, వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేసి మాట్లాడారు.లయన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో 302 రోజు నుండి అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 302 రోజుల నుండి నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేసినప్పుడు సంవత్సరం పాటు ఈ కార్యక్రమం ఎలా నిర్వహించాలని ఆందోళన చెందామన్నారు.కానీ పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషుల సహకారంతో విజయవంతంగా 302 రోజులు నిర్వహించామని వివరించారు.నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి రోజురోజుకు పేషెంట్ల సంఖ్య పెరుగుతుందన్నారు.అందుకు తగ్గట్లుగా అల్పాహారం పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి నిత్యం సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఆర్ సి చిలుముల శ్రీనివాస రెడ్డి, జెడ్ సి మర్రు హనుమంతరావు, పబ్లిక్ క్లబ్ సెక్రెటరీ పెద్దిరెడ్డి గణేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ సెక్రెటరీ పెద్దిరెడ్డి గణేష్, లయన్స్ క్లబ్ ట్రెజరర్ రాచకొండ శ్రీనివాస్, డాక్టర్ పెద్దిరెడ్డి మహేష్ దంపతులు, పయిడిమర్రి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-భువనగిరి

భారత రాజ్యాంగ గ్రంధాన్ని పౌరులందరికీ అందరికి ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దాదాపు రెండు గంటల పాటు రహదారిని ధిగ్బందించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ గ్రంధాన్ని పౌరులందరికీ ఉచితంగా పంపిణీ చేయాలని గతంలో కలెక్టర్ పమేలాసత్పతికి వినతిపత్రం అందజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో ధర్నా నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వినోద్‌యాదవ్, సంజీవ్, స్వామి, ధర్మసమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య మహారాజ్, లింగస్వామి మహారాజ్, నర్సింగ్‌రాజ్, కార్యదర్శి సురేష్ కోశాధికారి శివ, వివిధ మండల కమిటీ నాయకులు రాకేష్ మహారాజ్, మహేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్

• డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట ప్రజల భద్రతకు భరోసా కోసమే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ నాగభూషణం అన్నారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు డీఎస్పీ నాగభూషణం, పట్టణ సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున పట్టణంలోని 9వ వార్డ్ ఎన్టీఆర్‌కాలనీలో సూర్యాపేట పట్టణ పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు.ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.సరైన ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్రవాహనాలు,నాలుగుఆటోలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ నాగభూషణం,సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై,పాత నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు.స్థానిక ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని సూచించారు.నేరాల నివారణ చర్యలలో భాగంగా స్థానికప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా కూడళ్లలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అనుమతి లేని ప్రయివేటు చిట్ ఫండ్స్‌లో చేరి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. అత్యవసర సమయంలో 100కు లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. సమాచారం



ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు యాట సైదులు, పడిశాల శ్రీనివాస్,యాకుబ్, ఏఎస్ఐ కుశలవ్,పోలీస్‌సిబ్బంది, జిల్లా ఆర్మీ పోలీసులు పాల్గొన్నారు.



తెలంగాణ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగా కనకటి లింగయ్య

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ బీసీ యువజన సంఘం మండల అధ్యక్షునిగా కనకటి లింగయ్యను, ఉపాధ్యక్షునిగా వేల్పుల కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్ట రాజు యాదవ్ తెలిపారు.సోమవారం మండలకేంద్రంలో లింగయ్య మాట్లాడుతూ బీసీ కులగణన కోసం,చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ల కోసం, విద్యా, ఉద్యోగ రంగంలో బీసీలకు అవగాహన కల్పిస్తూ తన వంతు నేను కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్‌కు, బీసీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసా శంకర్‌కు, దొనకొండ నరేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవీన్,శ్రీకాంత్, సందీప్, హరీష్, బీసీ నాయకులు పాల్గొన్నారు

అర్ధరాత్రి దొంగల హల్‌చల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలకేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి బీసీకాలనీలో దొంగలు హల్‌చల్ చేశారు. ఎస్సై జి.వెంకటశ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ..యమహా ఆర్ 15 బీఎస్6 రెడ్ బైక్ జేపీ 6 0 6 3 , రూ.50 వేల విలువైన బైకు ,దొంగిలించారని తెలిపారు.మరిన్ని వాహనాలు దొంగలించేందుకు ప్రయత్నించారని, సీసీ టీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయని తెలిపారు.బాధితుడు మొగలగాని పరుశ రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



డయాలసిస్ పేషెంట్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో కిసాన్‌నగర్‌లో అభివృద్ధి పనుల్లో పర్యవేక్షణలో భాగంగా వార్డుల్లో సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా డయాలసిస్ పేషెంట్‌ను కలిసి అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పరామర్శించారు.



వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేయాలి

• ఉద్యాన శాఖ అధికారి కన్నా జగన్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఆయిల్‌ఫామ్ సాగు చేసేరైతుల వివరాలను ఆన్లైన్‌లో నమోదుచేసి ప్రభుత్వం విధించిన లక్ష్యం పూర్తి చేయాలని సూర్యాపేట ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారి కన్నా జగన్ కోరారు. సోమవారం రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఆన్లైన్లో నిర్వహించాల్సిన సర్వే గురించి ఆయిల్ ఫాం కంపెనీ క్షేత్రస్థాయి సిబ్బందికి క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు.సూర్యాపేట మండలం తాళ్లకంపాడు గ్రామంలో నూతనంగా సాగుచేయనున్న రైతు మండవ వెంకన్న వ్యవసాయ క్షేత్రంలో ఈ శిక్షణా కార్యక్రమంను సూర్యాపేట ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారి కన్నా జగన్ నిర్వహించారు. ఆన్లైన్ యాప్‌లో రైతు దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసే పద్ధతి ,ప్రిలిమినరీ సర్వే చేసే పద్ధతిని కంపెనీ సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో పతాంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ తెలంగాణ డివిజనల్ మేనేజర్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ జె హరీష్,ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, క్షేత్ర స్థాయి సిబ్బంది రంగు ముత్యంరాజు, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్,అంజి,నరేష్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి

ఉపాధిహామీ చట్టంలో పని చేస్తున్న వారికి వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండలంలోని తాటిపాముల గ్రామంలో సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్ వడదెబ్బలక్షణాలు, తీవ్రమైన జ్వరం, తలనొప్పి, తలతిప్పడం, వికారం, వాంతులు ఆగుట, చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, రక్త పోటు,బిపి తగ్గుట, తికమక పడుట,మూర్ఛ, కడుపులో తిప్పటం, నీళ్ల విరేచనాలు, నాలుక పిడుచి కట్టుట, శరీరానికి కావలసిన నీరు లభించక గుండె, మూత్రపిండాలు పని చేయక పోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పనికి వెళ్ళే వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలు ఎండలో



ఉదయం పదిగంటల లోపు, సాయంత్రం 4గంటల తర్వాత పనికి వెళ్ళాలని, తరుచుగా మంచినీళు తాగాలని, చేతి రుమాలు, టోపీ ధరించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ డిపో ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామచంద్ర, స్వరూపకుమారి, పంచాయతీ సెక్రెటరీ వాంకుడోతు రాజు,సంధ్యారాణి, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రానికి చెందిన వరిమడ్ల ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. అదేవిధంగా పట్టణకేంద్రానికి చెందిన వైరాగ్యం భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలకు గొంగిడి ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆడెపు శ్రీశైలం,సట్టు తిరుమలేష్, గౌటేలక్ష్మణ్, సంధిలా భాస్కర్‌గౌడ్, కాకర్ల ఉపేందర్, జస్వంత్, రేగు సిద్ధులు,రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకు కేసీఆర్ కప్ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సీఎం కప్ ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడలను గ్రామాలలో క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మునుగోడు నుండి నల్లగొండ రోడ్డు పనుల శంకుస్థాపనకు ఒక కోటి 50 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు చండూరు మండలాల 42 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు కర్నాటి స్వామి యాదవ్, పల్లె కళ్యాణి, చండూరు జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మునుగోడు నియోజవర్గ ప్రత్యేక అధికారి యాదగిరి, తాసిల్దార్ లు కృష్ణారెడ్డి,



అర్చన, ఎంపీడీవో విజయ్ భాస్కర్, మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి, బొమ్మర గూని ఎంకన్న, ఎంపీటీసీలు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, ఈద నిర్మల శరత్ బాబు, పోలగోని విజయలక్ష్మి సైదులుగౌడ్, ఒంటెపాక వెంకటమ్మ వెంకన్న, సర్పంచులు మిర్యాల వెంకన్న గుర్రాల పరమేష్ గాజుల పారిజాత, గుర్రం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించాలి

● ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మధ్య సమన్వయ లోపం కొనసాగుతున్నదని తద్వారా పలు మండల సమస్యలు పెండింగ్‌లో ఉంటున్నాయని గుర్తు చేసి మళ్లీ పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. ప్రతి సమావేశానికి మండల అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఎంపీటీసీలు సరిత నగేష్, సిలువేరు విష్ణు మాట్లాడుతూ అధికార పార్టీ సర్పంచ్, ఎంపీటీసీలకు కూడా సకాలంలో బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి, మార్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, ఇన్‌చార్జి తాసిల్దార్ తారకరామన్, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, ఎంఈఓ గురువారావు, సూపరిండెంట్ సయ్యద్ యాకూబ్, ఎంపివో ఝాన్సీ, ఏపీవో వెంకటేశం, ఏపీఎం సంకు హరి, ఏవో స్పందన, ఆర్ అండ్ బీ ఏఈ అనిత, అగ్రికల్చర్ ఏఈ శ్వేత, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బోడ నర్సమ్మకు నివాళి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం మేడిచందాపురం గ్రామానికి చెందిన బోడ నరసమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్ నరసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం

నవతెలంగాణ-నాంపల్లి



క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని నాంపల్లి ఎంపీపీ, క్రీడల కన్వీనర్ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి అన్నారు. మండల స్థాయి సీఎం కప్ టోర్నీ 2023 క్రీడలను సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషు కుమార్, తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సయ్యద్, పి ఈ టి కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, సపావత్ సర్దార్ నాయక్, జల్లెల్ల సైదులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడ పోటీలను ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో ర్యాంక్ సాధించిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్‌రెడ్డి, మార్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య, స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, ఇంచార్జ్ తాసిల్దార్ తారకరామన్, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు,ఏపీవో వెంకటేశం, ఎంపీటీసీ సిలువేరు విష్ణు, పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐ, ఎస్ఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ కె.బిసన్న, టౌన్ ఎస్ఐ సురేష్‌ను సోమవారం నందికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజు, టౌన్ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రంగారెడ్డి, చిన్ని, బాలాజీ, సీనియర్ నాయకులు యోహాను, జనార్దన్, ముజీబ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, రత్నం, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశానికి ఆహ్వానం

నవతెలంగాణ-పెద్దవూర

2023 - 24 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సవంత్సరంలో ప్రవేశాన్ని కోరుకునే విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు నల్లగొండ జిల్లా చలకుర్తి క్యాంపు నవోదయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతి తప్పకుండా పాస్ అయి ఉండాలని ఇందుకు సంబంధించిన ప్రవేశ పరీక్ష జూలై 22వ తేదీన జరుపబడుతుందని తెలిపారు. అందుకు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 31 మే 2023 ఇందుకు సంబంధించిన వివరాలను డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ నవోదయ డాట్ గౌట్ డాట్ ఇన్ వెబ్సైట్లో చూసి అప్లైచేసుకోవాలని పేర్కొన్నారు.

వెంకన్న మృతికి సంతాపం

నకిరేకల్:నకిరేకల్ మున్సిపాలిటీ 7 వ వార్డు బాబాన్ సాహెబ్‌గూడెంకు చెందిన భూపతి వెంకన్న గౌడ్ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు భూపతి వెంకట్ నారాయణ , కోశాధికారి కొండ యాదగిరి, సభ్యులు కొండ శ్రీను , మధగోని వెంకన్న , కొండ వెంకన్న , భూపతి శ్రీను గౌడ్, భూపతి సైదులు , భూపతి సత్యనారాయణ పాల్గొన్నారు.

గండూరి సత్యనారాయణకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన గండూరి సత్యనారాయణ గుండె పోటుతో ఆదివారం రాత్రి 10 గంటలకు మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. చిట్యాల పట్టణ పద్మశాలి భక్త మార్కండేయ సంక్షేమ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, గంజి వెంకటేష్, చెరుపల్లి శేషగిరి, పున్న పాండు, గంజి సుధాకర్, కొంపెల్లి అశోక్, కుర్ర రవి, వనం దశరథ పాల్గొన్నారు.

అటెండర్ సత్తయ్యకు నివాళ్లు

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల పరిషత్ కార్యా లయంలో అటెండర్‌గా పని చేస్తున్న నాంపల్లి సత్తయ్య అనా రోగ్యంతో ఆదివారం మృతి చెందారు. సోమ వారం నాంపల్లి మండల ఎంపీపీ దంపతులు ఏడుదొడ్ల శ్వేతా రవీం దర్‌రెడ్డి సత్తయ్య మృతదేహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. సత్తయ్య కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి ఎల్లవేళలా తోడుంటామని హామినిచ్చారు. ఈ సందర్భంగా సత్తయ్య చేసిన సేవలను గుర్తు చేసుకొని అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తిని కోల్పోయామని కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు కుమార్, పంచాయతీ కార్యదర్శి పెద్దులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తా విజయమే లక్ష్యంగా పని చేయాలి

పెద్దవూర : కర్ణాటకను ఆదర్శంగా తీసుకొని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త విజయమే లక్ష్యంగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు యూత్‌కు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్ఫూర్తితో, అంకిత భావంతో పని చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేఖ విధానాలను, వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు.

యువత క్రీడలలో రాణించాలి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

యువత తమకు ఆసక్తి ఉన్న క్రీడలలో రాణించాని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల స్థాయి సీఎంకప్ పోటీలను ఆయన స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో ప్రారంభించారు.మండల స్థాయి పోటీలు ఈనెల 17వ తేదీ వరకూ జరుగుతాయని, అనంతరం డివిజన్, జిల్లా స్థాయి పోటీలు ఉంటాయని, పోటీలలో యువత పాల్గొని తమ ప్రతిభను కనబర్చాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి మక్బూల్అహ్మద్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీఓ మాధవరెడ్డి, ఎంఈఓ అరుంధతి, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జనసేన మండల అధ్యక్షుడిగా దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి దుర్గాప్రసాద్‌ను మునుగోడు మండల జనసేన పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ జనసేన మునుగోడు నియోజకవర్గ కోఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి సోమవారం మునుగోడు మండల కేంద్రంలో మండల స్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తానన్నారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడుతో పాటు మరి కొంతమంది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా వీరమల్ల సైదులు, జాల రమేష్, జనరల్ సెక్రెటరీ అనంత నరేష్, కార్యవర్గ సభ్యులుగా గాద రమేష్, దండు జానకిరామ్, ఒర్రె అశోక్, ఉడతల చింటూ, తదితరులను ఎన్నుకున్నారు.

పౌరుడికి రాజ్యాంగగ్రంధాన్ని అందివ్వాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత రాజ్యాంగ గ్రంధాన్ని పౌరులందరికీ ఉచితంగా అంది ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఉచితంగా రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి అందివ్వాలని కోరుతూ డిఎస్పి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డిఎస్పి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ గ్రంధాన్ని పౌరుడికి అంది ఇవ్వాలని కోరుతూ గత రెండవ తేదీన జిల్లా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చామని ఇంతవరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో ధర్నా చేపట్టినట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా రాజ్యాంగ గ్రంధాన్ని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లగొండ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు సైదులు, రమేష్, వెంకన్న, శ్రీను, జగన్, వంశీ, యాదగిరి, రవి, దినేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-కట్టంగూర్

క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరధారుఢ్యం లభిస్తాయని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ,ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లు అన్నారు. సీఎం కప్ పేరుతో నిర్వహిస్తున్న మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడ పోటీలను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ జిల్లా మత్తి లింగయ్య, జెడ్పిటిసి తరాల బలరాములు, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, ఎంపీడీవో పోరెళ్ళ సునీత, ఎంఈఓ నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, పిడి రాజశేఖర్, ఎంపీఓ అత్తర్ ఫర్వేజ్,ఏపీవో కడెం రామ్మోహన్, పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ కబడ్డీ క్రీడ పోటీలను జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగాఉండి ప్రోత్సహిస్తుందనిఅన్నారు. క్రీడాకారులు గొప్పగా రాణించి రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రతి గ్రామపంచాయతీలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్,స్థానిక తాసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో అస్గర్అలీ,ఎస్ఐ పెద్దపంగ బాబు, మండల వ్యవసాయ అధికారి జానకి రాములు, స్థానిక సర్పంచ్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్ రెడ్డి, సుంకి శాల సర్పంచ్ రామకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సీఎం కప్ క్రీడా పోటీలను సోమవారం చిట్యాల మండలం పెద్దకాపర్తిలో ఎంపీపీ కొలను సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎస్సై ధర్మ పంచాయతీ అధికారి పద్మ, సర్పంచ్ ఆరూరి లాలమ్మ, మరి జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ముఖ్యమంత్రి సీఎం కప్ -2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు తెలిపారు. సోమవారం ఎంపీపీ జిల్లా విద్యాధికారి బిక్షపతితో కలిసి మండల కేంద్రంలోని సెవెంత్ డే ఉన్నత పాఠశాల అవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారులు పోకల రాజు, ఎంపీడీవో దండ జితేందర్ రెడ్డి, ఎంపీఓ రవికుమార్, ఆర్ఐ అక్తర్ అలీ, నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, ఎంఈఓ నరసింహ నాయక్, పీఈటీలు జి. శ్రీనివాస్, అరుణ, శ్రీలేఖ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లింగయ్య, వెంకన్న, యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : యువతీ, యువకులందరూ మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొని గెలుపొంది జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో కొండమల్లేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలలో ఉన్న యువకులు, యువతులు అందరు కూడా కబడ్డీ, కోకో, వాలీబాల్ వంటి పోటీల్లో పాల్గొని గెలుపొంది జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, తాసిల్దార్ ఎం మహేందర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో కృష్ణకుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందా సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం మండల ఎంపీపీ బాలాజీ నాయక్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు విద్యారంగం తో పాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రఘు, ఎస్సై హరిబాబు, మండల వైద్యాధికారి ఉపేందర్, ప్రభుత్వ మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం, నాయనవాని కుంట గ్రామానికి చెందిన కొట్టే హరికృష్ణయాదవ్ గత కొద్దీ రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి సోమవారం బాధితుడి నివాసానికి వెళ్లి కుటుంభ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి కొట్టే హరి కృష్ణను ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం ఎంపీపీ భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ ఎడవల్లి దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ జానీవెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ విక్రంరెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, అనుముల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిదేండ్లుగా నిరీక్షణ..ఆపై సమ్మెలోకి..

- డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గత తొమ్మిది సంవత్సరాల నుండి తమకు ఎటువంటి న్యాయం జరగలేదని, ప్రభుత్వ ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోలేదని ఇక చూసి చూసి తప్పనిసరి పరిస్థితులలో సమ్మెలోకి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నామని రేషన్ డీలర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు తెలిపారు. రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 5 నుండి తలపెట్టనున్న సమ్మెకు సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం కలెక్టరేట్ ఏవో మోతిలాల్, ఏఎస్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం 2021 లో సబ్ కమిటీ వేసి రెండు సంవత్సరాలు గడిచిన నేటికి ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని ఆరోపించారు. రేషన్ డీలర్లు చాలీచాలని కమిషన్లతో గత 40 సంవత్సరాలుగా పనిచేస్తూ పెరిగిన ధరలతో, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన చెందారు. ఇప్పటి వరకు అనేకమార్లు మంత్రులను, ప్రజాప్రతితులను కలిసి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తులు చేసిన నేటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ మాట్లాడుతూ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, గౌరవ వేతనం ఇవ్వాలని గత ఏప్రిల్ 20 నాడు రాష్ట్ర పౌరసరఫరాల



కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, గోదాము పాయింట్లలో వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, కరోనా సమయంలో మరణించిన డీలర్లకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డులు, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదీలోపు సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ, నల్లగొండ జిల్లా డివిజన్ అధ్యక్షులు పులిచింతల సత్తిరెడ్డి, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొర్ర శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగాలి

నవతెలంగాణ-దేవరకొండ

యువత స్వయం శక్తితో ఎదగాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విభూమ్ డ్రై క్లీనర్స్ షాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, రమావత్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

నవతెలంగాణ-కేతపల్లి



ఆధ్యాత్మికతతో ప్రశాంతత లభిస్తుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో సోమవారం యాదవులు నిర్వహించే శ్రీ గంగాదేవమ్మ - శ్రీ లింగమంతుల స్వామి జాతరలో ఆయన పాల్గొని అమ్మవారు స్వామివారిని దర్శించుకుని యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయంగా వాయించే డోలును స్వయంగా డోలు వాయిస్తూ భక్తులకు ఉత్సాహాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం అందజేసిన దైద రవీందర్

కేతపల్లి మండల భీమారం గ్రామంలో గంగ దేవమ్మ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ దేవాలయానికి విరాళం అందజేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సోదరీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి సింగిల్ విండో చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, కేతేపల్లి ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కొప్పోలు గ్రామశాఖ అధ్యక్షుడు కప్పల సైదులు, చింతమల్ల అనిల్‌కుమార్, రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 98 -99 10వ తరగతి క్లాస్ చదువుకున్న తోటి విద్యార్థిని అయిన మల్లెమోని నిర్మల ఆర్థిక సమస్యతో బాధపడుతుందని తెలుసుకుని తోటి విద్యార్థులు రూ.36,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల సత్యనారాయణ, జిట్టా చంద్రకాంత్, మాస నరేష్, బడుగు శివకుమార్, చిరబోయిన నరసింహ, పోలాస కన్నయ్య, కాసం నరసింహ, అబ్దుల్ కాసిం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర గ్రామ పంచాయతీ వార్డుమెంబర్ వూర మధు గత కొద్దిరోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకుని సోమవారం పెద్దవూర మండల కేంద్రంలోని బాధితుదుడు మధు నివాసానికి వెళ్లి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, తిరుమలగిరి సాగర్ మండల ఎంపిపి ఆంగోతు భగవాన్ నాయక్, మిట్టపల్లి శ్రీనివాస్, హైమద్ అలీ, బిఆర్ఎస్ యువజన నాయకులు నడ్డి సత్యం యాదవ్, నడ్డి లక్ష్మయ్య, వూర సైదులు తదితరులు పాల్గొన్నారు.



సోని ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ-నకిరేకల్

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శి భైరి సోని మృతికి బీఆర్ఎస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. నకిరేకల్ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పదిహేను రోజులుగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి జెపిఎస్‌లను పట్టించుకోక పోగా, ఉద్యోగంలో చేరకపోతే తొలగిస్తా మని బెదిరింపులకు పాల్పడడం విచారకరమన్నారు. వీరి వ్యాఖ్యలతో మనస్తాపానికి గురైన వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలో భైరి సోని ఉద్యోగిని గ్రామ పంచాయితీ కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. సోని మరణంపై ప్రభుత్వం వెంటనే స్పందించి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి, మృతురాలి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, కేతాఫల్లి మండల ఎడ్ల అధ్యక్షులు విజయ్, చిట్యాల మండల ఉపాధక్షులు గ్యార శేఖర్, కోశాధికారి మునుగోటి సత్తయ్య, బీఎస్పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో సోమవారం నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏ ఒక్కరు దృష్టిలోపంతో బాధపడకూడదని తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులను అందజేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్గూరి విష్ణువర్ధన్ సాగర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కిరణ్, సిబ్బంది సంతోష, లక్ష్మి, శ్రీనివాస్, మహేష్, సునంద, అనిత, యాదమ్మ ప్రజలు పాల్గొన్నారు.